**కౌంటర్ టెర్రరిజం మరియు వ్యవస్థీకృత నేరాల గురించి భారతదేశం-ఇటలీ జాయింట్ వర్కింగ్ గ్రూప్ యొక్క 5వ సమావేశం**

జనవరి 17, 2025

ఉగ్రవాద నిరోధం మరియు వ్యవస్థీకృత నేరాల పై భారతదేశం-ఇటలీ జాయింట్ వర్కింగ్ గ్రూప్ (JWG) యొక్క 5వ సమావేశం 16-17 జనవరి 2025న ఇటలీలోని రోమ్‌లో నిర్వహించబడింది.

2. ఈ సమావేశం భారతదేశం తరపున విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలో ఉగ్రవాద నిరోధం సంయుక్త కార్యదర్శి శ్రీ కె.డి. దేవల్ మరియు ఇటలీ తరపున విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలో భద్రతా శాఖ డైరెక్టర్ మరియు రాజకీయ వ్యవహారాల సీనియర్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ అలేసాన్డ్రో ఎజోని సహ-అధ్యక్షతన జరిగింది.

3. ఇరు పక్షాలు పొంచి ఉన్న దేశీయ, ప్రాంతీయ మరియు అంతర్జాతీయ ఉగ్రవాద ప్రమాదాల గురించి చర్చించారు మరియు ఉగ్రవాదం మరియు అంతర్జాతీయ వ్యవస్థీకృత నేరాల నిరోధం వంటి విస్తృత శ్రేణి అంశాలలో పరస్పర సహకారం గురించి  అభిప్రాయాలను పంచుకున్నారు.

4. ఉగ్రవాద ప్రయోజనాల కోసం సాంకేతికత దుర్వినియోగాన్ని సమర్థవంతంగా ఎదుర్కోవడానికి సహకారాన్ని పెంపొందించే అవసరాన్ని గుర్తించి, ఇరు పక్షాలు ఈ సమస్యను నివారించడం మరియు ముప్పును తగ్గించడం గురించి తమ అనుభవాలను పంచుకున్నాయి. ఉగ్రవాద చర్యలకు బాధ్యులైన వారిని సమర్థవంతంగా శిక్షించడం ఎంత ముఖ్యం అనేది కుడా వారు పేర్కొన్నారు.

5. రెండు వ్యూహాత్మక భాగస్వామ్య దేశాల మధ్య జరిగిన ఈ సమావేశం UN, GCTF మరియు FATF తో సహ్ బహుళ పక్షాల వేదికలపై  పరస్పర సహకారాన్ని బలోపేతం చేయవలసిన నిబద్ధతను ధృవీకరించింది. ఇరు పక్షాలు వివిధ ద్వైపాక్షిక ఒప్పందాల పై కొనసాగుతున్న చర్చలను ముందుకు కొనసాగించడానికి అవసరమైన విధానాలు మరియు మార్గాల గురించి కూడా చర్చించారు.

6. భారతీయ ప్రతినిధి బృందం ఇటలీలోని  కసెర్టాలో ఇంటర్-ఏజెన్సీ లా ఎన్‌ఫోర్స్‌మెంట్  అకాడమీని కూడా సందర్శించి, అక్కడి అధికారులను  కలుసుకున్నారు మరియు అకాడమీ మరియు భారతదేశంలోని ప్రతినిధి సంస్థ మధ్య సామర్థ్య నిర్మాణ చర్యలను బలోపేతం చేయడం గురించి చర్చించారు.

7. ఇరు పక్షాలు తమకు అనుకూలమైన తేదీన ఢిల్లీలో జాయింట్ వర్కింగ్ గ్రూప్ యొక్క తదుపరి సమావేశాన్ని నిర్వహించడానికి అంగీకరించాయి.

న్యూ ఢిల్లీ

జనవరి 17, 2025